ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

బోథ్ : జెండా ఎగరవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిలావర్‌పూర్ : పార్టీ జెండాను ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో శనివారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ వాడలా నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

బోథ్, ఏప్రిల్ 27 : మండలంలోని సోనాలలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కన్వీనర్ నారాయణ రెడ్డి పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. నాడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ రుక్మన్ సింగ్, మాజీ డైరెక్టర్ రాయలు, నాయకులు మంగలి, చిన్నయ్య, చిలుకూరి నరేందర్, ప్రధాన కార్యదర్శి బోరిగెపు రాజారాం, యేరేకార్ మహేశ్వర్, కాడర్ల స్వామి, చిలుకూరి రమణ, సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

బిలావర్‌పూర్‌లో..

బిలావర్‌పూర్, ఏప్రిల్ 27 : శనివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని మండలంలోని గుండంపల్లీ గ్రామం లో జిల్లా పరిషత్ చైర్మన్ విజయలక్ష్మీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ సుభాష్‌రావు, తాజమాజీ ఎంపీపీ ఏలాల అమృత మం డల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏలాల చిన్న రెడ్డి, మాజీ సర్పంచులు గంగారెడ్డి ఉన్నారు.

ముథోల్‌లో..

ముథోల్, ఏప్రిల్, 27: బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్ సూచించారు. శనివారం ముథోల్‌లో బీఆర్ఎస్ పార్టీ

ముథోల్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముథోల్ : జెండాను ఎగురవేస్తున్న నాయకులు

కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈయన వెంట ఎంపీటీసీ గంగాధర్, నాయకులు విట్టల్‌తో పాటు ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు ఉన్నారు.

భైంసాలో..

భైంసా, ఏప్రిల్, 27 : పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ పార్లమెంట్ ఎన్నికల ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రమాదేవి, విలాస్ గాదేవార్,డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ విమల గాదేవార్, లలిత, చరణ్, రాజేష్, సురేష్, రావుల పోశెట్టి, వాసే, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

భీంపూర్‌లో..

భీంపూర్, ఏప్రిల్ 27: భీంపూర్, కరంజి(టి), పిప్పల్‌కోటి గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదిలాబాద్ ఎంపీ స్థానం మంచి మెజార్టీతో బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఈ సందర్భంగా జడ్పీటీసీ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కపిల్, లింబాజీ, మహేందర్ తదితరులున్నారు.

భీంపూర్‌లో రైతులకు స్వీట్లు తినిపిస్తున్న జడ్పీటీసీ సుధాకర్

ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

బోథ్ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాంసి (తలమడుగు): ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్, ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని సూర్యనగర్, సాకేర, నాగుగూడ, ఘన్పూర్, గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాడు బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు, పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ రుక్మన్ సింగ్, మాజీ డైరెక్టర్ రాయలు, సత్యనారాయణ, చిలుకూరి రమణ, చిలుకూరి నరేంద్ర, సోనాల వీడీసీ అధ్యక్షుడు మునేశ్వర్ సోమన్న పాల్గొన్నారు.

తానూర్, ఏప్రిల్, 27 : బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి అన్నారు. శనివారం మండలంలోని మొగిలి గ్రామంలో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. వీరి వెంట ఎంపీటీసీ సిరిమొల్లా లక్ష్మణ్, డైరెక్టర్ గజానంద్ పటేల్, శివదాస్‌పటేల్, గంగాభుషణ్, లక్ష్మణ్, నాణేశ్వర్ ఉన్నారు.

గుడిహత్నూర్, ఏప్రిల్ 27 : గుడిహత్నూర్ మండలంలోని వైజాపూర్, గోపాల్‌పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేర్లతో ప్రజలను మోసం చేసిందని నాయకులు విమర్శించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి భారీ మెజార్టీతో ఆత్రం సక్కును గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జీ తిరుమల్ గౌడ్, నాయకులు జాదవ్ రమేశ్, సర్పే సోంబాయి, బేర దేవన్న, పాటిల్ రాందాస్, జాదవ్ భీంరావ్, కెంద్రే వెంకట్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

తాంసిలో..

తాంసి, ఏప్రిల్ 27 : మండలంలోని వడ్డాడి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ ఎంపీగా ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్నప్రకాశ్, వెంకటరమణ, రఘు, వినోద్ రెడ్డి, మహేందర్, అండె అశోక్, నాగారెడ్డి పాల్గొన్నారు.

తాంసి(తలమడుగు), ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరిగిందని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున బీఆర్ఎస్ నాయకులతో కలిసి పల్లి(బీ) గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్లా, వెంకటేశ్, రమేశ్, గజానన్, అశోక్, శ్రీనివాస్, రమాకాంత్, సంతోష్, చందు, అజయ్ పాల్గొన్నారు.

ప్రగతి కోసం ఆత్రం సక్కునే గెలిపించాలి

భీంపూర్, ఏప్రిల్ 27: గ్రామాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కునే గెలిపించాలని జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ కోరారు. భీంపూర్‌లో శనివారం ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు జీ నరేందర్ యాదవ్, లింబాజీ, రవీందర్, ఉత్తంరాథోడ్, ముకుంద సంతోష్, జహీర్ అహ్మద్, అనిల్, సంజీవ్‌రెడ్డి, ఎం.కల్చాప్‌యాదవ్, అఫ్రోజ్ తదితరులున్నారు.

బజార్‌హత్నూర్, ఏప్రిల్ 27 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు ఆత్రం సక్కుని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గిర్నూర్, కాండ్లీ గ్రామాల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తరపున సర్పంచుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చైతన్య, జనార్దన్, రమణ, రాజారాం, వినోద్, లక్ష్మణ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డాడి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముథోల్ : మొగిలిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి

బజార్‌హత్నూర్ గిర్నూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ఓటరు స్లిప్పుల పంపిణీ

కుంటాల, ఏప్రిల్, 27 : మండలంలో మే 13న జరగనున్న పోలింగ్ కోసం శనివారం ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 11 మంది వృద్ధులు, వికలాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పిస్తామన్నారు.

దస్తూరాబాద్‌లో..

దస్తురాబాద్, ఏప్రిల్ 27 : మండలంలోని అన్ని పోలింగ్ బుత్‌ల పరిధిలోని గ్రామాలలో శనివారం బీఎల్‌వోలు ఓటర్లకు పోలింగ్ చిట్టీలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారని ఎంపీవో అనిల్ కుమార్ అన్నారు. ఓటర్లు అందరికి పోలింగ్ చిట్టీలను అందజేయాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించుకోవాలి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 27 : గ్రామాల్లో ప్రజల సమస్యలను అధికారులు, ప్రజల సమన్వయంతో పరిష్కరించుకోవాలని సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ పోటే శోభాబాయి అన్నారు. శనివారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పోటే శోభాబాయి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయా శాఖలకు చెందిన అధికారులు చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజల పాలనపై సమావేశంలో ఎంపీటీసీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, ఎంపీవో జీవన్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మీర్జా జిలానీబేగ్, ఎంపీటీసీలు మడావి భీంరావ్, జాదవ్ స్వర్ణలత, ఆశాబాయి, మధూకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భానుకుమార్, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, ఏఈవో కరుణ పాల్గొన్నారు.

గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం

- **జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు**
- **నమస్తే కథనాలతో కదిలిన పోలీసు యంత్రాగం**

నమస్తే ఎఫెక్ట్

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 27 : గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల శనివారం ప్రకనటలో తెలిపారు. నిర్మల్ జిల్లాకు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం సమీపంగా ఉండడంతో మత్తుపదార్థాల కట్టడికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఎవరైనా గంజాయి సాగు చేసినా...విక్రయించినా సామాజిక బాధ్యతగా పోలీసులకు సమాచారం అందించాలని అలా సమాచారం అందించిన వారికి పారితోషకం ఇచ్చి వారి పేర్లు, వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.పిబ్రవరి, ఏప్రిల్ నెలలో మొత్తం 6 గంజాయి కేసులు నమోదయ్యాయని 19 నిందితులు, 26.11 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం రెండు రోజుల పాటు ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన తనిఖీలను చేపట్టామని ఈతనిఖీల్లో గంజాయితో పాటు రేషన్ బియ్యం, నగదు, మద్యం, గుడుంబా, చీరలను స్వాదీనం చేసుకున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బాగంగా ఇప్పటి వరకు 2.3 కిలోల గంజాయి, 2508 లీటర్ల మద్యం, రూ.1,40,03,310, 13,800 కిలోల రేషన్ బియ్యం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899

NT-311840-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

భీంపూర్, ఏప్రిల్ 27: అన్ని శాఖల క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల్లో ప్రగతి సాధ్యమవుతుందని వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న అన్నారు. భీంపూర్ రైతువేదిక భవనంలో శనివారం వైస్ ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు, రైతులు ఇతరులకు అవసరమైన కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలను తహసీల్ సిబ్బంది సకాలంలో జారీ చేయాలని కోరారు. గృహజ్యోతి తదితర ఆరు గ్యారెంటీల పథకాలు అర్హులందరికీ వచ్చేలా అధికారులు శ్రద్ధ తీసుకోవాలని జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి, వైద్యాధికారి నిఖిల్ రాజ్, కోఆప్షన్ మెంబర్ జహూర్‌అహ్మద్, ఎంపీటీసీలు స్వప్న, గంగమ్మ ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, ఏప్రిల్ 27 : అంబేద్కర్ ఆశయాలు భావితరాలకు మార్గదర్శకాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. పట్టణంలోని సుభాష్ నగర్‌లో సారిపుత్త బుద్ధవిహార్ కమిటీ, యువ సంఘటన కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని, గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి దశ, దిశ చూపిన రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. మహనీయుల

నివాళులు అర్పిస్తున్న జోగు రామన్న

జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకుంటూ వారి బాటలో నడువాలని సూచించారు. కార్యక్రమంలో అన్నెలా వసంత్, చంద్రశేఖర్ భగత్, అవినాశ్ పాటిల్, వినోద్ పరేకార్, దమ్మపాల్, ప్రశాంత్‌తెలంగ్, లోకేశ్ పాటిల్, దీపక్ కానిండే, నాగానంద్ తెలంగ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే వేడుక

ఎదులాపురం/జైనథ్ ఏప్రిల్ 27 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ లోని అంగన్‌వాడీ కేంద్రం 1, మండలంలోని బెల్గాంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో అలరించారు. ఇక్కడ ఐసీడీఎస్ జిల్లా సంక్షేమాధికారి సబిత తదితరులు పాల్గొన్నారు.

'ఎర్లీ బర్డ్' ను సద్వినియోగం చేసుకుందాం

- **ముందస్తు పన్ను చెల్లించిన వారికి ఆస్తి పన్నులో ఐదు శాతం రాయితీ**
- **ఏప్రిల్ 30 వరకు చెల్లించే వారికే అవకాశం**

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 27: ముందస్తు పన్ను చెల్లించే వారికి ప్రభుత్వం రాయితీ అందిస్తోంది. ఆస్తిపన్ను రాబట్టుకునేందుకు మున్సిపాలిటకి అదాయాన్ని సమకుర్చేందుకు మున్సిపల్ శాఖ ఎర్లీ బర్డ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఖానాపూర్ మున్సిపాలిటీలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎర్లీ బర్డ్ పథకంలో భాగంగా ముందస్తు పన్ను చెల్లించే వారికి ఐతు శాతం రాయితీ కల్పించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన గడువు ఇంకా మూడు రోజులు మాత్రమే మిగిలి ఉంది. రికార్డుల ప్రకారం ఖానాపూర్ మున్సిపాలిటీల్లో ఈ ఎడాది రూ.1.57(ఒక కోటి యాభైయేడు లక్షలు) లక్షల ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యం ఉండగా మొత్తం 7,510 అసెస్‌మెంట్లు ఉన్నాయి. ప్రభుత్వ అదేశాల మేరకు దృష్టి సారించిన అధికార యంత్రాంగం ఈనెల 1వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మున్సిపాలిటీలో రూ.5 లక్షలు ఆస్తి పన్ను వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఇంటర్ ఫలితాలు గర్వకారణం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 27 : కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ పలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సంపాదించడం నిర్మల్ జిల్లాకే గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్రస్థాయి ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో మొదటి స్థానం సాధించిన సందర్భంగా విద్యార్థులను, ఎస్‌వోలను అభినందించి వారికి శుబాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఈవో రవీందర్ రెడ్డి, కేజీబీవీ కళాశాలల ప్రత్యేక అదికారులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం, ఏప్రిల్ 27 : విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి, న్యాయమూర్తి క్షమాదేశ్‌పాండే సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్యభట్ట ఇంటర్నేషనల్ పాఠశాలలో శ్రీ వేంకటేశ్వర సంగీత నాట్య కళా నిలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని రిమ్స్ సూపరిండెంట్ డాక్టర్ అశోక్ కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ విజయబాబు, నృత్య శిక్షకురాలు హిమజ వైద్య ఉన్నారు.

వడదెబ్బ తగలకుండా చర్యలు

తాంసి, ఏప్రిల్ 27 : ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి సౌకర్యం, టెంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డీఆర్డీవో పీడీ సాయన్న సూచించారు. శనివారం మండలంలోని పొన్నారి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న చెరువు పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో మోహన్ రెడ్డి, ఏపీవో, ఈసీ గంగయ్య, టీఏ రాజన్న పాల్గొన్నారు.

మే డే ను జయప్రదం చేయండి

ఖానాపూర్, ఏప్రిల్ 27: కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు కార్మికుల కోడ్‌లను రద్దు చేసేందుకు కార్మికులు పోరాడాలని ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్ పిలిపునిచ్చారు. పట్టణంలో శనివారం మే డే వాల్ పోస్టర్లను నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగన్న, జైవింద్, స్వామి, రాజేశ్వర్, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లారీని ఢీ కొని ఒకరికి గాయాలు

నర్సాపూర్, ఏప్రిల్ 27 : మండలములోని చాక్‌పల్లి గ్రామ శివారులో ఆగి ఉన్న టారీని ఢీకొన్న సంఘటన శనివారం తెల్లవారు ఝామున చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన ప్రకారం భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కదం దినేష్ అనే యువకుడు నిర్మల్ నుంచి తిమ్మాపూర్‌కు కారులో వస్తుండగా ఆగి ఉన్న కారును ఢీకొట్టడంతో ఆనంద్‌కు కాలు చేయి విరిగి తీవ్ర గాయాలైనాయి.స్థానికులు 108 కు సమాచారం ఇచ్చి దవాఖానకు తరలించారు. తండ్రి ఆనంద్‌రావ్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ హన్మాండ్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పనులు పూర్తి చేయాలి

కుంటాల, ఏప్రిల్, 27: మండలంలోని 21 ప్రభుత్వ ఏఏపీసీల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఎంపీడీవో అబ్దుల్ రహీం అధికారులకు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ రూ. 77.20 లక్షల నిధులతో విద్యుత్, తాగునీటి సౌకర్యం, మొదలగు పనులను పూర్తి చేయడంతో పాటు నాణ్యమైన సామాగ్రి ఉపయోగించాలని సూచించారు. సమావేశంలో పంచాయతీరాజ్ డీఈ సురేశ్, ఎంఈవో ముత్యం, ఐకేపీ ఏపీఎం అశోక్, తదితరులు ఉన్నారు.

మక్క దహనం !

కుంటాల, ఏప్రిల్, 27 : కుంటాల మండలంలోని విట్టాపూర్ గ్రామానికి చెందిన గల్లాపురం రమేష్ అనే రైతుకు చెందిన మక్కజొన్న పంట అర్ధ ఎకరం శనివారం ప్రమాదవశాత్తు కాలిపోయింది. దీంతో 50 వేలకు పైగా నష్టం వాటిల్లింది. మొక్కజొన్న పంటకు నిప్పు అంటడంతో చూసిన రైతులు గ్రామస్తులకు సమాచారం అందించగా మంటలను ఆర్పి వేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. రూ.50,000లు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుచున్నాడు.

పరీక్ష కేంద్రం కొనసాగించాలని వినతి

జైనథ్(బేల), ఏప్రిల్ 27 : బేల మండలంలోని కీర్తన డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగేలా చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్‌రావ్ శనివారం వినతి పత్రం అందజేశారు. బేల మండల కేంద్రం చుట్టుపక్కల గ్రామాలకు రవాణా సౌకర్యంలేక సుమారు 400 మంది గిరిజన అమ్మాయిలు ఆదిలాబాద్ వెళ్లలేక డిగ్రీ విద్యకు దూరమవుతున్నారన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కాకతీయ యూనివర్సిటీ వీసీ రమేశ్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి తిరుమలదేవితో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

కేసులపై సత్వరమే స్పందించాలి

దిలావర్‌పూర్, ఏప్రిల్ 27 : పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వివిధ రకాల కేసులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా 100 డయల్‌కు వెంటనే స్పందించాలని నిర్మల్ గ్రామీణ సీఐ బి.శ్రీనివాస్ అన్నారు. శనివారం దిలావర్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. అనంతరం ఎస్ఐ, పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సుమాంజలీ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

కుంటాల, ఏప్రిల్, 27 : మండలంలో మే 13న జరగనున్న పోలింగ్ కోసం శనివారం ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 11 మంది వృద్ధులు, వికలాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించనున్నట్టు తెలిపారు.

దస్తూరాబాద్‌లో..

దస్తురాబాద్, ఏప్రిల్ 27 : మండలంలోని అన్ని పోలింగ్ బుత్‌ల పరిధిలోని గ్రామాలలో శనివారం బీఎల్‌వోలు ఓటర్లకు పోలింగ్ చిట్టీలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారని ఎంపీవో అనిల్ కుమార్ అన్నారు. ఓటర్లు అందరికి పోలింగ్ చిట్టీలను అందజేయాలని సూచించారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

ముథోల్, ఏప్రిల్, 27 : మండల కేంద్రమైన ముథోల్‌లోని గురుకుల కళాశాలలో గల స్ట్రాంగ్ రూమ్‌ను ఎలక్షన్ అబ్జర్వర్ రాజేంద్ర విజయన్, కలెక్టర్ ఆశిష్ సం